అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

విశ్వసేన వాయిస్, దిన పత్రిక
లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్:
9282978241

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 255 సోమవారం 23 - 12 - 2024 ఎడిటర్ : ఎం రవీందర్ సెల్ : 9182978241 పేజిలు : 04 వెల : 04

## రాహుల్ గాంధీకి యుపి కోర్టు సమన్లు


2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్22, న్యూఢిల్లీ :** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి యుపి కోర్టు సమన్లు జారీ చేసింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కులగణనపై చేసిన వ్యాఖ్యలకు గాను బరేలీ జిల్లా కోర్టు ఈ సమన్లు జారీ చేసినట్లు

## ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం..

- మోడీకి కువైట్ అత్యున్నత గౌరవం
- ‘ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ ది గ్రేట్’ తో సత్కారం
- 43 ఏళ్ల తర్వాత కువైట్ను సందర్శించిన భారత ప్రధాని


2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఇంటర్నెట్ డెస్క్ :** కువైట్ తన దేశ అత్యున్నత గౌరవంతో ప్రధాని నరేంద్ర మోడీని సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాహ్ కువైట్ అత్యున్నత పౌర పురస్కారం ‘ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ ది గ్రేట్’ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి అందించారు. కువైట్-భారతదేశం మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషికి ఈ గౌరవం లభించింది. 43 ఏళ్ల తర్వాత ఒక భారత ప్రధాని కువైట్ ను సందర్శించిన

## అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి


2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, హైదరాబాద్ :** హీరో అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇంటి వద్ద ఓ యూ జేఏసీ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు నిరసనకు దిగారు.

## అల్లు అర్జున్‌కు మేం వ్యతిరేకం కాదు.. తప్పు ఎవరు చేసిన కేసు నమోదు చేస్తాం : డీజీపీ జితేందర్



2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, హైదరాబాద్:** చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, పోలీసులు ఏ వర్గానికి వ్యతిరేకం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. పౌరుల భద్రత తమకు ముఖ్యమని చెప్పారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో కొత్తగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య థియేటర్? ఘటనపై స్పందించారు. అల్లు అర్జున్ సినీ హీరో అయినా క్షేత్రస్థాయిలో పరిస్థితులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమాజంలో శాంతిభద్రతలు ఫరిఢవిల్లాలంటే పౌరులు

## అమిత్ షాకి వ్యతిరేకంగా తమిళనాడు సిఎం తీర్మానం..


2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, చెన్నై :** డా.బి.ఆర్. అంబేద్కర్‌పై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా డిఎంకె తీర్మానాన్ని ఆమోదించింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అధ్యక్షతన ఆదివారం డిఎంకె ఉన్నత స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 12 తీర్మానాలను ఆమోదించింది. పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తొలి తీర్మానం చేశారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యల్ని ఈ తీర్మానం ఖండించింది. ”ప్రజాస్వామ్య దేవాలయంలో దేశ హెూంమంత్రి ఇంత అవమానకరంగా మాట్లాడటం సిగ్గుచేటు. హెూంమంత్రి ప్రసంగం నుండి దృష్టి మరల్చేందుకు పార్లమెంటు లోపల మరియు వెలుపల బిజెపి ప్రదర్శించిన డ్రామా చాలా హాస్యాస్పదంగా ఉందని కార్యనిర్వాహక కమిటీ అభిప్రాయపడింది” అని తీర్మానంలో పేర్కొంది. అలాగే ఫెంగల్ తుపాను కోసం విపత్తు సహాయ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఒక దేశం, ఒక ఎన్నిక బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయించింది. ఈ విధానం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని,

## థియేటర్ ఘటన రాజకీయం చేయవద్దు: మంత్రి కోమటిరెడ్డి


2

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రిని అగౌరవపరిచే విధంగా అల్లు అర్జున్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఇదే సమయంలో అల్లు అర్జున్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో, మరోసారి ఈ అంశం ఆసక్తికరంగా మారింది.ప్రముఖ నటుడు అల్లు అర్జున్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి స్పందించారు. ఈ క్రమంలో తాజాగా కోమటిరెడ్డి సాక్షితో మాట్లాడుతూ..’సంధ్య థియేటర్ వద్ద ఘటనకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయి. పర్మిషన్ లేకుండా అల్లు అర్జున్ థియేటర్ కి వచ్చాడు. ప్రభుత్వానికి, సినిమా ఇండస్ట్రీకి మధ్య గ్యాప్ లేదు. సంధ్య థియేటర్ వద్ద ఘటనను రాజకీయం చేయవద్దు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. పరామర్శకు లీగల్ సమస్యలేంటి?. శ్రీతేజ కు అయ్యే వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది?. సినీ ఇండస్ట్రీ శ్రీతేజ్ను ఎందుకు పరామర్శించ లేదు’ అని ప్రశ్నించారు.అంతకుముందు.. పుష్ప-2 బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తాను నిర్లక్ష్యంగా

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం..

మొదటిపేజీ తరువాయి సందర్భంగా ఆయనకు ఈ గౌరవం దక్కింది.ఇదిలా ఉండగా.. రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని మోడీ శనివారం కువైట్ చేరుకున్నారు. 43 ఏళ్లలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. "మేక్ ఇన్ ఇండియా" ఉత్పత్తులు కువైట్లో ముఖ్యంగా ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, మెకానికల్ మెషినరీ, టెలికమ్యూనికేషన్ రంగాలలో కొత్త ప్రవేశాలు చేస్తున్నందుకు తాము సంతోషిస్తున్నట్లు మోడీ తెలిపారు. భారతదేశం నేడు ప్రపంచ స్థాయి ఉత్పత్తులను అత్యంత తక్కువ ఖర్చుతో తయారు చేస్తోందని తెలిపారు. ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించడానికి చమురుయేతర వాణిజ్యాన్ని వైవిధ్యపరచడం కీలకమని చెప్పారు. ఫార్మాస్యూటికల్, హెల్త్, టెక్నాలజీ, డిజిటల్, ఇన్నోవేషన్, టెక్స్టైల్ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు గొప్ప అవకాశం ఉందన్నారు. ఇరువైపులా ఉన్న వ్యాపార వర్గాలు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు పరస్పరం చర్చించుకోవాలని ఆయన కోరారు.

# రాహుల్ గాంధీకి యుపి కోర్టు సమన్లు

మొదటిపేజీ తరువాయి సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎన్నికల ప్రచారంలో కులగణనపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధానికి దారితీసేలా ఉన్నాయంటూ ఓ పిటిషన్ దాఖలైంది. ఈ వ్యాఖ్యలపై మొదట ఎంపి-ఎమ్మెల్యే కోర్టులో కేసు దాఖలు చేశామని అన్నారు. అయితే కేసును కొట్టివేయడంతో పిటిషన్‌దారు బరేలీ జిల్లా కోర్టును ఆశ్రయించారు. 2025 జనవరి 7న హాజరుకావాలని యుపి కోర్టు సమన్లు జారీ చేసింది.

# అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి

మొదటిపేజీ తరువాయి వారందరూ ఒక్కసారిగా బన్నీ ఇంటిలోపలికి వెళ్లే ప్రయత్నం చేశారు. రేవతి మరణానికి అల్లు అర్జున్ కారణం అంటూ నినాదాలు చేశారు. ఆమె కుటుంబానికి రూ. కోటి పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్‌కు మేం వ్యతిరేకం కాదు.. తప్పు ఎవరు చేసిన కేసు నమోదు చేస్తాం : డీజీపీ జితేందర్

మొదటిపేజీ తరువాయి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని డీజీపీ గుర్తు చేశారు. సినీ ప్రమోషన్? కంటే పౌరుల భద్రత, రక్షణే తమకు ప్రాధాన్యమని స్పష్టంచేశారు. ఇలాంటి ఘటనలు జరగడం సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని, అందువల్లే ప్రతి జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్రంలో 20 ఎస్పీ కార్యాలయాలు, మరో 9 ఉన్నాయని, ఇప్పటివరకు 27 భరోసా కేంద్రాలను ప్రారంభించినట్లు డీజీపీ చెప్పారు. సినిమాల్లో హీరోలైనా బయట మాత్రం పౌరులేనని అన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను కూడా తెలుసుకోవాలని సూచించారు. చట్టానికి లోబడి పోలీసు శాఖ పని చేస్తుందని, తప్పు ఎవరు చేసినా కేసులు నమోదు చేస్తామని స్పష్టంచేశారు. పౌరుల రక్షణే తమకు ప్రాధాన్యమని, అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదని డీజీపీ తెలిపారు. చట్టప్రకారం అల్లు అర్జున్‌పై చర్యలు తీసుకున్నామని, సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరమని అన్నారు.

# అమిత్ షాకి వ్యతిరేకంగా తమిళనాడు సిఎం తీర్మానం..

మొదటిపేజీ తరువాయి స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాత ఎన్నికల విధానాలను నాశనం చేసిందని డిఎంకె కార్యవర్గ సమావేశం పేర్కొంది. మైనింగ్ ప్రాజెక్ట్‌కు అన్నాడిఎంకె మద్దతిస్తోందని, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) చట్టాన్ని సవరించే బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని డిఎంకె విమర్శించింది. మేలూర్‌లో టంగ్‌స్టన్ మైనింగ్ హక్కులను హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వ ప్రకటనను తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం అనుమతించబోనని ముఖ్యమంత్రి స్టాలిన్ ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.

# థియేటర్ ఘటన రాజకీయం చేయవద్దు: మంత్రి కోమటిరెడ్డి


మొదటిపేజీ తరువాయి వ్యవహరించినట్లు వస్తున్న ఆరోపణలను హీరో అల్లు అర్జున్ తీవ్రంగా ఖండించారు. అవన్నీ నూటికి నూరు శాతం అబద్ధాలేనని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో తన వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సాగుతున్న దుష్ప్రచారంగా అభివర్ణించారు.పోలీసుల అనుమతి లేకుండానే తాను థియేటర్ కు వెళ్లినట్లు, తొక్కిసలాట అనంతరం పోలీసుల సూచనలు పెడచెవిన పెట్టినట్లు కొంత మంది చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. తనను మానవత్వంలేని మనిషిగా చిత్రీకరించడం బాధించిందన్నారు. సమాచార లోపం వల్లే ఈ పరిస్థితి నెలకొందన్నారు. సినిమా థియేటర్ నాకు గుడి లాంటిది. అక్కడ ప్రమాదం జరగడం నాకు చాలా బాధగా ఉంది. బాధిత కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. ఆ ఘటన తర్వాత నిర్మాత బన్నీ వాసు వెళ్లి బాధిత కుటుంబంతో మాట్లాడారు. నేను కూడా వస్తానంటే ఉద్రిక్త పరిస్థితులు ఉన్నందున మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని చెప్పి వారించారు. నాపై పోలీసులు కేసు నమోదు చేసినందున బాధిత కుటుంబాన్ని కలిస్తే చట్టపరంగా తప్పుడు సంకేతాలు వస్తాయని లీగల్ టీం సైతం గట్టిగా చెప్పడం వల్లే అక్కడికి వెళ్లలేకపోయా తెలిపారు.

# మెదక్ చర్చిని సందర్శించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ..



విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, మెదక్: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మెదక్ జిల్లాలో పర్యటించారు. మెదక్ చర్చి ప్రారంభమై 100 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నుంచి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో మెదక్ చర్చిని గవర్నర్ సందర్శించారు. చర్చిని మొత్తాన్ని కలియ తిరిగిన జిష్ణుదేవ్ వర్మ అక్కడ జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.

# టోల్ రుసుము శాశ్వతం కాదు



విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, న్యూఢిల్లీ, డిసెంబరు 22: మౌలిక వసతుల ప్రాజెక్టుల అమల్లో అధికారులు నిజాయితీగా వ్యవహరించాలని నొక్కి చెబుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది. టోల్ రుసుము వసూలు శాశ్వత ప్రక్రియ ఏమీ కాదని స్పష్టం చేసింది. దాన్ని నిరంతరం వసూలు చేస్తామంటే అది నిరంకుశత్వం కిందకే వస్తుందని తెలిపింది. ఈ ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనానికి ఉద్దేశించినవే తప్ప ప్రయివేటు సంస్థల లాభాలు ఆర్జించడానికి కాదని తెలిపింది. ప్రజానీకంపై భారం మోపుతూ అన్యాయంగా ఇతరులకు లాభాలు వచ్చేలా సహకరిస్తామంటే అనుమతించబోమని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం శుక్రవారం వెలువరించిన తీర్పులో తెలిపింది. ఢిల్లీ-నోయిడా డైరెక్ట్ (డీఎన్‌డీ) ఫ్లై వేపై టోల్ రుసుము వసూలు విషయమై కుదిరిన రాయితీ ఒప్పందాన్ని 2016లో అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ నోయిడా టోల్ బ్రిడ్జి కంపెనీ(ఎన్‌టీబీసీ) సుప్రీంకోర్టులో అప్పీలు చేసింది. విచారణ జరిపిన ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. అసలు రాయితీ ఒప్పందమే లోపభూయిష్టంగా ఉందని తెలిపింది. ఉత్తమ నిబంధన ఏమిటంటే... ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకునే విధానాలు, నిబంధనలను ప్రభుత్వం రూపొందించాలి. అవి నిజంగా ప్రజలకు ప్రయోజనం కలిగించాలి. వాటి ద్వారా ఎవరూ అనుచిత లబ్ధి పొందకూడదు. ప్రజానీకానికి ఇబ్బంది పెట్టి ప్రజల ఆస్తి ద్వారా ఎవరూ అక్రమ లాభాలు పొందకూడదు. అవసరమైన ప్రజా మౌలిక సదుపాయాలను కల్పించిందన్న కారణంతో ప్రజలు వందలాది కోట్ల రూపాయలు ఎన్‌టీబీసీఎల్, ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థలకు చెల్లించేలా చేశారు. రుసుము రూపంలో ఆ పై వెకు అయిన ఖర్చును ఎన్‌టీబీసీఎల్ తిరిగి వసూలు చేసుకుంది. లాభాలు కూడా ఆర్జించింది. అందువల్ల ఇంకా ఫీజు/టోల్ వసూలు చేయకుండా హైకోర్టు ఆదేశాలు ఇవ్వడంలో తప్పేమీ లేదు అని పేర్కొంది. రాయితీ ఒప్పందంలోని 14వ ఆర్టికల్‌లో... టోల్‌ను శాశ్వత ప్రాతిపదికన వసూలు చేసుకోవచ్చన్న అర్థం వస్తుండడంతో దాన్ని హైకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో కూడా హైకోర్టు నిర్ణయంతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. ప్రజాప్రయోజనం అత్యధికంగా ఉండే ప్రాజెక్టులు చేపట్టే సమయంలో అధికారులు ఏకపక్ష వైఖరికి దూరంగా ఉండాలి. న్యాయమైన, పారదర్శకతతో కూడిన స్పష్టమైన వి?ధానాన్ని అమలు చేయలి. ఈ కేసులో ప్రభుత్వం అలా ఒటి ప్రయత్నం చేసినట్టు కనిపించలేదు. టెండర్ల జారీ, పోటీదార్ల నుంచి కాంపిటీటివ్ బిడ్స్ ఆహ్వానించడంలో ఏ చొరవ చూపించలేదు. ప్రాజెక్టు పనులు పూర్తయినప్పటికీ అవినీతి నిరోధక చట్టం కింద దర్యాప్తు జరిపేందుకు తగిన కేసే' అని పేర్కొంది. యూపీ, నోయిడా, ఇతర అధికారులను తప్పుపట్టింది.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# సెయింట్ జోసెఫ్ చర్చ్ గుట్టల బజార్ నందు పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం పేదలకు చీరలు దుప్పట్లు ఇవ్వడం జరుగుతుంది. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సెయింట్ జోసఫ్ కో కేథడ్రల్ చర్చ్ విచారణ గురువులు శ్రీ తెలపనేని అంతోని ఈ యొక్క కార్యక్రమాన్ని ఖమ్మం పిఠాధిపతులు శ్రీ సగిలి ప్రకాష్ సూచన మేరకు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఫాదర్ అంతోని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేదలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా సహాయం చేయటం అనేది క్యాథలిక్ చర్చి నందు వస్తున్న సంప్రదాయం. ఏసు జన్మదిన నీ పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టటం చాలా ఆనందదాయకము అని పేర్కొన్నారు. అదేవిధంగా దేవాది దేవుని యొక్క కృపావరాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రెక్టెడ్ ఫాదర్ గువ్వల ప్రవీణ్, కమిటీ సభ్యులు చర్చి పెద్దలు పాల్గొన్నారు.

# అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడి 50 ఏండ్ల స్వర్ణోత్సవ సభలను, ప్రదర్శనను జయప్రదం చేయండి

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడి 50 ఏండ్లు అవుతున్న సందర్భంగా ఖమ్మం జిల్లా వైరా పట్టణంలో డిసెంబర్ 31వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నామని ఆ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాలరావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు యోగానందం, కార్యదర్శి గడ్డం లక్ష్మణ్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలో రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సమావేశం ఆరెంపల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గడ్డం లక్ష్మణ్, యోగానందం ముత్యాలరావు హాజరై ప్రసంగిస్తూ, వైరా పట్నంలో భారీగా కళాకారులతో ప్రదర్శన నిర్వహిస్తామని, అనంతరం గాంధీ సెంటర్ లో, పాత బస్టాండ్ సెంటర్ లో కళాకారులతో ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహిస్తామని వారు తెలిపారు. 1975లో అత్యవసర పరిస్థితి కాలంలో, హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్ యు నిర్మాత, ఇంజనీరింగ్ విద్యార్థి అమరుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, చలపతి రావు, కానూరి వెంకటేశ్వరరావు, కాశీ పతి, లలిత, గీత, అంబిక నాయకత్వంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆవిర్భవించిందని, నాటినుండి నేటి వరకు వేలాదిమంది కళాకారులు ఆ సంఘంలో




పనిచేశారని, 50 సంవత్సరాల కాలంలో అనేక రుగ్మతల పైన కళారూపాలు రూపొందించి, సాంస్కృతిక పోరాటాలు నిర్వహించిందని వారు తెలిపారు. ఎందరో కళాకారులు అమరులైనారని వారు తెలిపారు. కల కోసం కాదు కల ప్రజల కోసమని కత్తి కలం పట్టి శ్రీకాకుళం ఉద్యమంలో సుబ్బారావు పాణిగ్రహి, చినబాబు, గోదావరి లోయ రైతాంగ పోరాటంలో అరుణోదయ రామారావులాంటి కళాకారులు తమ జీవితాలను ప్రజల కోసం అంకితం చేసి, పోరాడారని వారి ఆశయ బాటలో నేటి కళాకారులు పయనించాలని సమాజ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. కనుక, వైరాలో జరుగుతున్న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 ఏళ్ల స్వర్ణోత్సవ సభలకు ఆర్థికంగా హార్దికంగా సహకరించి జయప్రదానికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కత్తుల మల్లయ్య, మహంకాళి వెంకన్న, కొట్టె సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గాలా నైట్స్ ఈవెంట్స్ పోస్టర్ ను ఆవిష్కరించిన యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** ఈనెల 31వ తారీఖు టీఎన్ జి ఓస్ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం గాలా నైట్స్ పేరుతో నిర్వహించబడే ఈవెంట్స్ పోస్టులను యువ నాయకులు మాటేటి కిరణ్ కుమార్ చేతుల మీదుగా నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గాలా నైట్స్ ఈవెంట్స్ నాన్ స్టాప్ మ్యూజిక్, ఫుడ్ స్టాల్స్, ఫన్ అండ్ ఎంటర్టైన్మెంట్ విత్ డాల్స్ లైవ్ పెర్ఫార్మెన్స్, లైవ్ దాండియా పెర్ఫార్మెన్స్ వంటి కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు వియూకే ప్రాంక్స్ ఉపేందర్, సాయి కళ్యాణ్, నజీర్, ఖమ్మం అప్డేట్స్ పవన్, బలరాం, దీపక్, ప్రవీణ్, గండికోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** ఇటీవల జరిగిన బదిలీలలో వేరే పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు ఎంపీపీఎస్ కట్టుకొమ్ము తండా ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పదోన్నతి పై మంగాపురం తండా పాఠశాలకు వెళ్లిన ఎస్.వి రమణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. అనంతరం కోనాయిగూడెం పాఠశాలకు వెళ్లిన ముత్తినేని సురేష్ పాఠశాల విద్యార్థులకు చేతన ఫౌండేషన్ తరఫున నోటు పుస్తకాలు అందజేశారు. చేతన ఫౌండేషన్ ద్వారా మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వరరావు, ఎస్.వి రమణ ప్రసాద్ ని మరియు ఎం.సురేష్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. జ్యోతి, గుప్తా, అప్పారావు, అనిల్ కుమార్, సంధ్య, క్రాంతి కుమార్, ఏ ఏ పి సి చైర్ పర్సన్ టి.సుశీల, అంగన్వాడీ టీచర్ ఎం.లలిత, స్రవంతి, ఎస్.ఎమ్.సి మాజీ చైర్మన్ శ్రీనివాసరావు, నవీన్, చేతన ఫౌండేషన్ కార్యకర్తలు నవీన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ శాఖ లో సెమీ క్రిస్మస్ వేడుకలు



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** విద్యుత్ విశ్రాంత భవనము నందు ఖమ్మం రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్. నాగేశ్వరరావు అధ్యక్షతన విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ఈ సురేంద్ర ముఖ్య అతిథిగా హాజరు అయి అందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేసి, అందరూ శాంతి సమాధానాలతో కలిసి జీవనం సాగించాలని తెలియపరిచినారు. అనంతరము కేకు కట్ చేసి వచ్చిన వారందరికీ పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం డి.ఈ. టెక్నికల్ వి సిహెచ్ బాబు రావు, డివిజనల్ ఇంజనీర్ రామారావు, విజిలెన్స్ డి ఇ వెంకటేశ్వర్లు, కన్స్ట్రక్షన్ డిఇ హీరాలాల్, రాములు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏడి రామకృష్ణ, కోక్య నాయక్, పురుషోత్తం లు, అకౌంట్స్ స్టాఫ్, కార్మికులు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమాన్ని కే. రామారావు, ఎస్. రామ రావు, తవుర్య, ఎంప్రసాద్ లు సమన్వయ పరిచారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# డివిజన్ అభివృద్ధికి కృషి చేయండి మంత్రి తుమ్మల



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** కాంగ్రెస్ పార్టీ లో చేరిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు ఆదివారం క్యాంపు కార్యాలయంలో గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునకొల్లు నీరజ, డి సి సి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, కార్పోరేటర్లు కమర్తపు మురళి, మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, నాయకులు సాధు రమేష్ రెడ్డి, పాలెపు వెంకటరమణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు బాల్దె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్ లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

## సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, భద్రాద్రి కొత్తగూడెం:** ఆదివారం పాల్వంచ మండలం రంగాపురంలో సేవాలాల్ సేన మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో గిరిజన రిజర్వేషన్ లను అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన గిరిజన హక్కులను పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని అన్నారు. ఉద్యోగాల నుంచి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దూరం చేస్తుందని అన్నారు. ప్రైవేటీకరణ పెరగడంతో ప్రభుత్వ ఉద్యోగాలలో భారీగా కోత జరుగుతుందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లు అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గిరిజన హక్కులు ఉద్యోగాలపై దాడికి పూనుకుంటుందని ధ్వజమెత్తారు. అలాగే గిరిజన భూములను అక్రమంగా గుంజుకుంటుందని దుయ్యభట్టారు. వీటిపై సేవాలాల్ సేన పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. గిరిజన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు దూరం అవుతున్నారని అన్నారు. అందుకు ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల విధానాలేనని స్పష్టం చేశారు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ లు హక్కును కూడా తీవ్రంగా పలచన చేయడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. గిరిజన జనాభా ప్రతిపాదికగా రిజర్వేషన్ లు అమలు చేయాలని, కాంట్రాక్ట్ డైలీవేజ్ క్యాజువల్ ఔట్సోర్సింగ్ ఇలా అన్ని ఉద్యోగాలలో రిజర్వేషన్ లు అమలు చేయాలని, ప్రైవేట్ రంగానికి రిజర్వేషన్ విస్తరించాలని, ప్రభుత్వ విభాగాలు ప్రభుత్వ రంగ సంస్థలు టీచింగ్ ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, కిషన్ నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యా వ్యవస్థలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

## పి ఆర్ టి యు తెలంగాణ ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించినట్లు ఐతె విద్యా రంగంలోని ప్రతి సమస్యని పరిష్కరించేందుకు కృషి చేస్తా నని టీజేఏసీ (36 సంఘాలు) బలపరిచిన పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, టి పి సి సి అధికార ప్రతినిధి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో పి ఆర్ టి యు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు కొమ్మినేని అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశంలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగం లోని సమస్యలు ప్రభుత్వము చే పరిష్కరింపబడె మార్గాలు అనే అంశంపై జరిగిన మీటింగు లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే సర్వీస్ రూల్స్ తయారు చేయించి గతంలో ఆగిపోయిన పదోన్నతులు ప్రతి ఉపాధ్యాయనికి దక్కే విధంగా కృషి చేస్తాను, సిపిఎస్ ను రద్దు చేయించి ఓపిఎస్ ను యిచ్చే విదంగా శత విధాల ప్రయత్నం చేస్తాను గతంలోనే ఇట్టి అంశంపైన పూర్తి స్థాయిలో పని చేసి మ్యానిఫెస్టోలో పెట్టించడం జరిగిందని తెలిపారు. మిగిలిపోయిన భాషా పండితులు, పి ఈ టి లకు పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తాను, ప్రతి సంవత్సరం విధిగా బదిలీలు పదోన్నతులు జరిగే విదంగా కృషి చేస్తాను, ఇహెచ్ఎస్ (ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కొరకు కార్డు) ను ప్రతి కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందే విధంగా కృషి చేస్తను, పాఠశాలల్లో విధిగా ఆటలు ఆడీన్చేందుకు ప్రతి పాఠ్య పుస్తకం లో ఆటలు కోసం ప్రతి తరగతికి గంట సమయం కేటాయించేలా సమయం ఇప్పిస్తను అన్నారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసేందుకు కృషి చేస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఓ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ఎస్ఎల్ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తులు శ్రీనివాసచారి, ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ ప్రచార కమిటీ ఇంచార్జి పాయిల్ రమేష్, పి ఆర్ టి ఏ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఓం ప్రకాష్, హరి ప్రసాద్, పోట్ల నాగేశ్వరావు, దుబ్బాకుల శ్రీనివాసరావు, ఎస్ ఎల్ టి ఏ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సుదర్శనాచారి, టి ఆర్ టి యు తెలంగాణ ఖమ్మం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష, శిరీష, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ యువజన సంఘం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22, ఖమ్మం:** ఆదివారం సెమీ క్రిస్మస్ సంబరాలు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ ఆఫీసులో జావిద్ భాయ్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు వేజెండ్ల సాయి కుమార్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్, ఖమ్మం యూత్ ఆర్ కె వైరా అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నిప్పు తదితరులు పాల్గొన్నారు.



# అమరావతిపై మళ్లీ దుష్టశక్తుల కుట్రలు



**విశ్వసేన వాయిస్, డిసెంబర్ 22,అమరావతి:** రాజధాని అమరావతిపై దుష్టశక్తుల కుట్రలు, కుయుక్తులు మళ్లీ మొదలయ్యాయి. ఎన్డీయే ప్రభుత్వం రాజధాని పనుల్ని శరవేగంగా ముందుకు తీసుకెళు తుండడంతో కన్నుకుట్టిన ఆ దుష్టశక్తులు మళ్లీ కలుగులోంచి బయటకు వచ్చాయి. అమరావతికి మద్దతిచ్చిన పార్టీలకు ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టినా... ఆ దుష్టశక్తులకు బుద్ధి రాలేదు. అమరావతికి ప్రపంచబ్యాంకు రుణం రాకుండా అడ్డుకునేందుకు మళ్లీ ఫిర్యాదుల పర్వానికి తెరతీశాయి. రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ కలసి రూ.15వేల కోట్ల రుణం ఇస్తుండడంతో... గుర్తుతెలియని వ్యక్తుల నుంచి తాజాగా ఈ నెల 18న ప్రపంచబ్యాంకు ఇన్స్పెక్షన్ ప్యానల్ కి ఒక ఫిర్యాదు వెళ్లింది. రాజధాని నిర్మాణానికి భూసమీకరణ చేయడం చట్టవిరుద్ధమని, రైతుల్ని బెదిరించి, భయపెట్టి సంతకాలు చేయించుకున్నారని ఆ ఫిర్యాదులో అసత్య ఆరోపణలు చేశారు. దానివల్ల అక్కడి ప్రజలు జీవనభృతి కోల్పోయారని, ఆహారభద్రతకు విఘాతం కలుగుతోందని, పర్యావరణ, సామాజిక ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రైతులతో అర్థవంతమైన చర్చలు జరపలేదని, సమాచారాన్ని గోప్యంగా ఉంచుతున్నారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నిర్మాణ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని ఫిర్యదు లో పేర్కొన్నారు. రైతు లతో అర్థవాతమైన చర్చలు జరుపలేదని, సమాచారాన్ని గొప్యంగా వుంచుతున్నారని ఆరోపించారు. 2014-19 మధ్య కూడా వైకాపా ప్రేరేపిత శక్తులు రాజధానిపై ఇలాంటి కుట్రల్నే అమలు చేశాయి. అప్పట్లో అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏఐఐబీ కలసి రూ.3,500 కోట్ల రుణం ఇచ్చేందుకు సిద్ధపడగా... ప్రపంచబ్యాంకుకు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేశారు. దానిపై అప్పట్లో ప్రపంచబ్యాంకు ఇన్స్పెక్షన్ ప్యానల్ ప్రత్యేక బృందాన్ని నియమించింది. ఆ బృందం పలు దఫాలు రాజధాని ప్రాంతంలో పర్యటించి, రైతులతో సమావేశాలు నిర్వహించి... అక్కడ ఎలాంటి ఉల్లంఘనలూ లేవని, రైతులు స్వచ్ఛందంగానే భూములిచ్చారని నిగ్గుతేల్చింది. రాజధానికి రుణం ఇచ్చేందుకు అంతా సిద్ధమైన దశలో... 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రుణం అక్కర్లేదని చెప్పేసింది. అమరావతి విధ్వంసానికి కంకణం కట్టుకుని ఐదేళ్లపాటు అనేక కుట్రలు అమలుచేసింది. రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చాక అమరావతికి మొదటి ప్రాధాన్యమిచ్చి... నిర్మాణ పనుల్ని వేగంగా పట్టాలెక్కిస్తోంది. కేంద్రం కూడా ముందుకొచ్చి అమరావతికి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తోంది. ఇది గిట్టనివాళ్లు అమరావతి అభివృద్ధిని అడ్డుకునే కుట్రలో భాగంగా ప్రపంచబ్యాంకుకు ఫిర్యాదు చేశారు.